జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం | 18 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవు

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**హుజురాబాద్, జనవరి 17, ప్రజా జ్యోతి:** లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని సింగపూర్ గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...

మిగతా 2 లో...



## అనునిత్యం విధుల్లో ఉండే పోలీసులకు...

# క్రీడలు ఉత్సాహాన్నిస్తాయి...

**జిల్లా జడ్జి నీలిమ**

**అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు, ఇదే స్ఫూర్తిని జీవితంలోను, విధి నిర్వహణలోను కొనసాగించాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- ఘనంగా ముగిసిన 3 వ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025**

**జగిత్యాల బ్యూరో, జనవరి 17, ప్రజాజ్యోతి:** అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ స్థానిక పోలీస్ పరేడ్ మైదానం లో 3వ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ –2025 ఘనంగా ముగిశాయి. ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి నీలిమ గ ఎల్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ హాజరై క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి నీలిమ మాట్లాడుతూ ..... ఎంతో పని ఒత్తిడితో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ వారికి స్పోర్ట్స్ మీట్ అనేది చాలా అవసరమని ఈ యొక్క స్పోర్ట్స్ మీట్ వల్ల మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించవచ్చు అన్నారు. మంచి ఆరోగ్యమే ఒక సంపద మంచి ఆరోగ్యం మనకు లభించాలంటే స్పోర్ట్స్ ద్వారానే వస్తుందని అన్నారు. రాబోయే రోజులో జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు మరింత ఉస్తానగా విధులు నిర్వహిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ..... క్రీడలలో గెలుపోటములు సహజమని

మిగతా 2 లో...



## మండలాలు ఏర్పడినప్పుడు

# ఇందుర్తి మండలం ఏర్పడుతుంది..

**బీసీ సంక్షేమ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**త్వరలో కొత్త రేషన్ కార్డులు**

**ఇందుర్తి మండలం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాము**

**చిగురు మామిడి జనవరి 17( ప్రజా జ్యోతి )** చిగురుమామిడి మండలం, కుల సర్వే అప్లికేషన్ ల సమాచారం ఆధారంగా కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తాయని బీసీ సంక్షేమ అలాగే రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తిలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జనవరి 26 నుండి

మిగతా 2 లో...

## పాత రేషన్ కార్డులను

# తొలగించడం లేదు

– కొత్త రేషన్ కార్డుల కోసం ఈనెల 26 నుండి సర్వే

– రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



4 లో...



# క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయండి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**సింగాపూర్ లో సర్వే పరిశీలన**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 17, (ప్రజాజ్యోతి )** ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి ఇంటింటికీ వెళ్లి కుటుంబ ఆర్థిక స్థితిగతులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం నిబంధనలు పాటించాలని సూచించారు. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీడబ్ల్యూవో సబిత,

మిగతా 2 లో...

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## అధైర్య పడొద్దు అండగా ఉంటామని హామీ

చిగురుమామిడి జనవరి 17(ప్రజా జ్యోతి)

ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి కుటుంబాలను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరామర్శించారు.ఇటీవల మృతి చెందిన ఇందుర్తి మాజీ సర్పంచ్ పులి నర్సవ్వ, నవాబ్ పెట్ మాజీ సర్పంచ్ చెప్యాల వేణు,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి తల్లి కాంతాల పుష్ప లత ఇటీవల మృతిచెందగా వారిని పరామర్శించారు, పిల్లి దుర్గయ్య,పిల్లి రాజవీర్, కంది రాజమ్మ,కొండాపూర్ గ్రామంలో వడియాల లక్ష్మి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భూర్ల మల్లేష్ లను మంత్రి పరామర్శించారు.బొమ్మనపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దరిపల్లి రవి కుమార్,తోపాటు రోడ్డు ప్రమాదంలో చెందిన చిన్నారి బొల్లి మహి





కుటుంబ సభ్యులను, రేకొండ గ్రామంలో మాడ అనిల్ రెడ్డి,గండ్రత్ భీమయ్య, బోయిని లక్ష్మయ్య కుటుంబాలను పరామర్శించి మంత్రి ధైర్యం చెప్పారు.వారికుటుంబాలకుఅండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి,ఆలయ ధర్మకర్త పూల లచ్చిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భారతీదేవి,కుతుబుద్దీన్, పరశురాములు,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, సత్యనారాయణ రెడ్డి,వంగర మల్లేశం,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పూదరి వేణుగోపాల్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి, చింతపూల నరేందర్,వడియాల సుధాకర్ రెడ్డి,మాచమల్ల రమణయ్య,గాదెపాక సునీల్,నరాల రాజయ్య,నాయకులు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందే మేకల పరశరాములు,మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి బాబు మియా,నాయకులు అందె సురేష్,ఠాకూర్ నరేందర్ సింగ్,శ్రీమూర్తి రమేష్,బోయిని సురేష్,బండోజు రాజేందర్,బొమ్మగాని వెంకటేశం గౌడ్,కూతురు రవీందర్ రెడ్డి,బోయిని నరేష్,మాచమల్ల కిషోర్,మిట్టపల్లి ఆదర్శ్, రెడ్డి యాదగిరి,సబ్బని సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సహాయం చేయడం లయన్స్ క్లబ్ లక్ష్యం

రామగిరి, జనవరి 17 (ప్రజాజ్యోతి ):

పేదలకు సహాయం చేయడం లయన్స్ క్లబ్ లక్ష్యంమని సెంటినరికాలనీ క్లబ్ అధ్యక్షులు మొల్మూరి శ్రీనివాస్, క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం రామగిరి మండలంలోని వేంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీ కాలని వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి రేకూర్తి హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్నిసౌకర్యాలు కల్పించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేదవారికి సహాయం చేయడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు వెళ్తుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని




కోరారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్,పరంకుసం శ్రీనివాస్ చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి మనుగడకు కీలకంగా మారనున్న భూ సేకరణ

రామగిరి, జనవరి 17 (ప్రజాజ్యోతి ):

సింగరేణి వ్యాప్తంగా పలు ఓపెన్ కాస్ట్ గనుల మనుగడకు భూ సేకరణ కీలకంగా మారానుంది. శుక్రవారం రామగుండం డివిజన్ లోని ఏరియా జీఎంలతో జరిపిన చర్చలో భాగంగా సింగరేణి మనగడకు అవసరమయ్యే భూ సేకరణ వివరాలను ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ వెల్లడించారు. ఆర్జీ–3 డివిజన్ పరిదిలోని ఓసీపీ–1 లో 330 హెక్టార్ల అటవీ శాఖ భూమి, ఓసీపీ–2లో 88 ఎకరాల పట్టా భూమి.,మణుగూరు ఓపెన్ కాస్ట్ కు 58 ఎకరాల అటవీ శాఖ భూమి, 160 హెక్టార్ల పట్టా భూమి.,జె.కె ఓపెన్ కాస్ట్ లో 152 నుండి హెక్టార్ల భూమి.,గోలేటి ఓపెన్ కాస్ట్ కి 615 హెక్టార్ల భూమి.,శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కు 200 హెక్టార్ల భూమి., ఆర్.కే ఓసీపీకి ఫేజ్ –2 లో 365 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం ఉందని తెలిపారు. ఆర్.జీ–1 సుందిల్లలో 265 ఎకరాల భూమి మైనింగ్ లీజ్ కింద ఉందని, కొందరు వ్యక్తులు వాటిలో పంటలు పండిస్తున్నారని, దీనిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.



జీడికే–5 వ ఓపెన్ కాస్ట్ లో 103 ఎకరాల భూమికి అవార్డు పాస్ చేయడం జరిగిందని తెలిపారు. మణుగూరు వీకే ఓపెన్ కాస్ట్ లో 928 హెక్టార్ల భూమి ఫేజ్ –1 కింద క్లియరెన్స్ వచ్చిందని, ఫేజ్ –2 కు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇతర ఓపెన్ కాస్ట్ లకు భూమి అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా సీ అండ్ ఎండీ నునావత్ బలరాం, డైరెక్టర్(పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.

# 28వ డివిజన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక



కరీంనగర్ బ్యూరో, జనవరి 17, (ప్రజాజ్యోతి )

కరీంనగర్ పట్టణం బిజెపి ఈస్ట్ జోన్ పరిధిలోని 28వ డివిజన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక జరిగింది. అశోక్ నగర్ శక్తి కేంద్ర ఇన్చార్జులు గొట్టిముక్కుల వెంకటరమణ , ఉప్పునీటి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పోలింగ్ బూత్ నియామక ప్రక్రియలో 224 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా జింక శ్యాం సుందర్,225 బూత్ అధ్యక్షునిగా తూముల ప్రదీప్, 226 బూత్ అధ్యక్షునిగా కందుకూరి శ్రీవాత్సవ,227 అధ్యక్షునిగా కట్ట రాజేష్, 228 అధ్యక్షునిగా మనోహర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బూత్ కమిటీ ఎన్నికల పరిశీలకులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శేటి సంపత్, ఆవుదుర్తి శ్రీనివాస్ డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి మహిళ ఆత్మహత్య

చొప్పదండి, జనవరి 17 ( ప్రజా జ్యోతి ):

చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన నాంపల్లి సూరవ్వ (55) అనే మహిళ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. అల్సర్, కడుపునొప్పి, ఇతర అనారోగ్య కారణాలతో జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగింది. దీంతో వాంతులు చేసుకుంటుండగా గమనించిన కుటుంబ సభ్యులు 108 లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించడంతో కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# నిధుల మంజూరు పై బిజెపి నాయకుల హర్షం



కోనరావు పేట జనవరి 17 (ప్రజాజ్యోతి ):

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల అభివృద్ధి పనుల కొరకు 35 లక్షల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ,వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చేన్నమనేని వికాస్ రావు కు బాలాజీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జింక వెంకటి,కిషన్ మోర్చా కోశాధికారి చర్లపల్లి వమాన్, బీజేపీ ఉప అధ్యక్షులు మోతుక్ మోహన్, బీజేపీ నాయకులు భైరాగోని సురేష్, బూతు అధ్యక్షుల బోయిని నర్సయ్య.భాజపా సినియర్ నాయకులు జయంత్ రెడ్డి.చల్ల జితేందర్, శ్రీనివాస్,గొల్లపెల్లి శ్రీనివాస్,అక్కమల్ల శంకర్ అక్షేయ, భరత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

హుజురాబాద్, జనవరి 17, ప్రజా జ్యోతి :

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలను విమర్శించడాన్ని నిరసిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దగ్ధం చేశారు. కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను గాజులు వేసి గాడిదపై ఊరేగిస్తూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ని మంత్రులను దూషించడం మానుకోవాలని, తన నోటి దురుసుతో, మీడియాలో కనబడాలని తాపత్రయం తప్ప వేరే ఉద్దేశం కౌశిక్ రెడ్డికి ఏదైనా అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతున్న సీఎం, మంత్రులను విమర్శించే నైతిక హక్కు కౌశిక్ రెడ్డికి లేదని అన్నారు. కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన నీకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఇకపై సీఎం, మంత్రుల ను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గంలో అడుగడుగున కౌశిక్ రెడ్డికి భౌతిక దాడులు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, నాయకులు అలేటి సుశీల, ప్రతాప నాగరాజు, కాంగ్రెస్ మహిళ నాయకురాల్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలింగ్ లో క్వాటర్లను ఎంపిక చేసుకున్న 21 మంది ఉద్యోగులు



**రామగిరి, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**
రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు ఏస్వోటూ జీఎం జీ. రఘుపతి శుక్రవారం క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తము 175 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 26 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారని, వారికి త్వరలోనే క్వార్టర్లకేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటు జీయంజి.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, డి.పి. ఎం.గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య పాల్గొన్నారు.

## ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు





**రామగిరి, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**
పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించి. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీధర్, ఆర్ఎంఓ రవీందర్, బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ హారతి, ల్యాబ్ టెక్నీషియన్ రాము, ప్రసాద్, సురేష్, తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా, మండల, గ్రామ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**హుజురాబాద్, జనవరి 17, ప్రజా జ్యోతి:**
హుజురాబాద్ ఎమ్మెల్యే చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మొలుగు పూర్ణచందర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మేము కూడా ఊరేగించగలం కానీ మాకు సంస్కారం ఉందని, ఇలాంటి చిల్లర వేషాలను మానుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్న నేత కౌశిక్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్షాద్, ఇర్ఫాన్, కోడెం అఖిల్, అఖిల్, భరత్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పోరేషన్ లో పర్యటించిన కమిషనర్



**గోదావరిఖని, జనవరి 17 (ప్రజాజ్యోతి )**
రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ శుక్రవారం కార్పొరేషన్ లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు.పారిశుద్ధ్య నిర్వహణ,ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.విటల్ నగర్ లో ప్రమాదకరంగా పగుళ్లు చూపిన వంతెనను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.గౌతమి నగర్ లోని కంపోస్ట్ యార్డ్,డ్రై రీసోర్స్ సెంటర్ పరిశీలించారు.తడి చెత్త తో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు.ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్షేత్ర స్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు.సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా డంపింగ్ యార్డ్ కు రవాణా చేయాలని అన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన ఉపకరణాలు,దుస్తులు వగైరా వెంటనే అందజేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు,ఇఇ రామన్,సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,సునీల్ రాథోడ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఉన్నారు

## రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు గ్రహీతలకు రెస్క్యూ జీఎం సన్మానం



**రామగిరి, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**
రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు గ్రహీతలకు రెస్క్యూ జీఎం కారెం శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. రామగుండం ఏరియాలోని ప్రధాన రెస్క్ స్టేషన్లో శుక్రవారం సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఝార్ఖండ్ రాష్ట్రంలోని ధన్బాద్లో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు తీసుకున్న సందర్భంగా చల్లా రవీందర్ రెడ్డి, బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, కటుకూరి రవీందర్ రెడ్డిలను రెస్క్యూ జనరల్ మేనేజర్ కారెం శ్రీనివాస్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూలో 25 సంవత్సరాలు ఎన్నో కష్టాలకు ఓర్చుకొని పూర్తి చేయడం సింగరేణికే గర్వకారణం అని, ఇకముందు కూడా మరెన్నో సేవలందించలన్నారు. జ్యుబ్లీ అవార్డును ధన్బాద్లో కుటుంబ సభ్యులతో కలిసి ఎందుకోవడం గొప్ప విషయం అన్నారు. రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవరావు, ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, నరసింహమూర్తి, జక్కుల కిషన్ రావు, వి.కళాధర్, మురళీకృష్ణ, అఖీపుద్దీన్, సంజీవ్, శ్రావణ్, ఎస్.కె.నవాబ్, యాక్టివ్ రెస్క్యూ ట్రైన్ పర్సన్స్ పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**హుజురాబాద్, జనవరి 17, ప్రజా జ్యోతి:**
ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల వివరాలు నమోదు చేయాలన్నారు.రేషన్ కార్డుల జారీకి సంబంధించి ఇంటింటికీ వెళ్లి కుటుంబ ఆర్థిక స్థితిగతులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం నిబంధనలు పాటించాలని సూచించారు. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రైతుభరోసా సర్వే పరిశీలనహుజురాబాద్ మండలం బోర్నపల్లి శివారులో చేపట్టిన రైతు భరోసా సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కేవలం సాగు చేస్తున్న భూములనే రైతు భరోసా కింద నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.వ్యవసాయేతర భూములు,ఇటుక బట్టీలు,కోళ్ల ఫారాలు ఉంటే వాటిని మినహాయించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్ బాబు, తహసీల్దార్ కనకయ్య ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీడబ్ల్యూవో సబిత, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పాత రేషన్ కార్డులను తొలగించడం లేదు

**- కొత్త రేషన్ కార్డుల కోసం ఈనెల 26 నుండి సర్వే**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**సైదాపూర్, జనవరి 17, ప్రజా జ్యోతి:**
గత ప్రభుత్వాలు అందజేసిన రేషన్ కార్డులను తొలగించబోమని బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గుండారపు శోభ - శ్రీనివాస్ నివాసంలో విలేకరుల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 26 నుండి కొత్త రేషన్ కార్డుల సర్వే గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేకుండా కొత్తగా పెళ్లయిన వారు, చేర్పులు, మార్పులు చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి సమస్యలను సైతం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 2 కోట్ల 81 లక్షల మందికి 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. పాత 90 లక్షల రేషన్ కార్డులు తొలగించే పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హత ఉండి రేషన్ కార్డు రాకుంటే సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కృష్ణయ్య, గుండారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 17, ప్రజా జ్యోతి:**

సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మనీ కమ్స్ అండ్ గోస్ మొరాలిటీ కమ్స్ అండ్ గ్రోస్ అన్న అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ కామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మంగలపల్లి ప్రతిభ కు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి అందుకుందని నిర్వాహకులు కళాశాలకు శుక్రవారం రోజున సమాచారం



ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ కే. వేంకయ్య, తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో – ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్.ఓ.డి మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రథమ బహుమతి లభించినందుకు ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం : తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 17, ప్రజా జ్యోతి:**

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ శుక్రవారం సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**02,వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముజబీత్ (ముజ్జు)**

**కోరుట్ల జనవరి 17 ప్రజాజ్యోతి**

అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల పట్టణం 02,వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముజబీత్ (ముజ్జు) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు, రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు శుక్రవారం వార్డులో అర్హత గల లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరి కొరకై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం



చేపట్టాక ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తుల్లో రేషన్ కార్డులు అవసరం ఉన్న వారి కోసం ఇంటింటా సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను సమర్పించని వారి కోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించేందుకు సమయం ఇస్తుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అర్హులందరికీ సంక్షేమ అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి అతిక్, లక్ష్మణ్ లు ఉన్నారు.

# పసుపు బోర్డు ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**కోరుట్ల జనవరి 17 ప్రజాజ్యోతి**

జాతీయ పసుపు బోర్డు మొట్టమొదటి చైర్ పర్సన్ గా నియమితులైన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డిని అంకాపూర్ లోని ఆయన నివాసంలో కోరుట్ల పట్టణ బీజేపీ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డా. యాదగిరి బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేని మహేష్, బిజెపి మాజీ పట్టణ అధ్య



క్షులు చిరుమల్ల ధనుంజయ్ పాల్గొన్నారు.

# ఏడుగురు పేకాట రాయుళ్ల పట్టివేత..?

**మల్లాపూర్ జనవరి 17, ప్రజాజ్యోతి:**

మండలకేంద్ర శివారు ప్రాంతంలో కొందరు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మల్లాపూర్ పోలీసులు పేకాట స్థావరాలపై దాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను పట్టుకుని 10,500 నగదు, వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కాగా పేకాట రాయుళ్ల పట్టివేత మంగళవారం జరగ్గా విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు గైకొంటామని పోలిసులు తెలపాల్సింది పోగ పేకాట రాయుళ్ల పట్టివేత గుట్టుగా వుంచడం పలు అనుమానాలకు తావిచ్చింది.

# సొంత పనులకు సర్కార్ కరెంట్..

**మల్లాపూర్ జనవరి 17, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని ఐకెపి ప్రభుత్వ కార్యాలయంలో విధులను నిర్వర్తిస్తున్న ఉద్యోగి తన ఎలక్ట్రిక్ స్కూటికి గత కొంత కాలంగా చార్జింగ్ పెట్టడాన్ని కార్యాలయానికి వస్తున్న ప్రజలు సొంత పనులకు సర్కార్ కరెంట్ వాడటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ వినియోగంలో ఐకెపి అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనేది స్పష్టం అవుతోంది. స్వంత పనులకు ప్రభుత్వ కార్యాలయం విద్యుత్ వినియోగిస్తున్న అధికారిపై ఏపిఎం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం పై ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.



# మాజీ జడ్పీటీసీ ఇంట విషాదం

**రామగిరి, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**

ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి మైదం భారతి అత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరప్రసాద్ తల్లి లలితమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో మండలంలోని ఆదివారం పేట గ్రామంలో విషాదం నెలకొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లలితమ్మ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. శోక సంద్రం లో ఉన్న భారతీ వరప్రసాద్ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# లలితమ్మకు పుట్ట దంపతుల నీవాళ్ళు

**రామగిరి, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన మైదం లలితమ్మ గురువారం రాత్రి అంరోగ్యంతో స్వగృహంలోనే మృతి చెందగా, పుట్ట దంపతులకు దగ్గరి లలితమ్మ ఆఖరి మజిలీలో పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ శైలజ హాజరై పూలమాల వేసి, అంజలీ ఘటించి నివాళులర్పించారు.



# బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ



**కొడకండ్ల / జనగామ, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**

మండలంలోని నర్సిగాపురం గ్రామానికి చెందిన దండెంపల్లి స్వరూప ఆరోగ్య పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం మృతురాలి ఇంటికి వెల్లి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదే గ్రామంలో దండేంపల్లి అంజయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధక్షుడు సిందే రామోజీ, చెంచు రాజిరెడ్డి, దేశగాని సతీష్ గౌడ్, పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ కప్పల శ్రీనివాస్, కుంచం హరీష్, పనస రాజు, తాళ్ల శోభన్, గ్రామ ముఖ్య నాయకులు, పనస యాకేష్, డి. శ్రీనివాస్, కప్పల రాజాలు, శ్రీకాంత్, వెంకన్న, యాదగిరి, కార్యకర్తలు యూత్, సోషల్ మీడియా, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# 'చేనేత పద్మ సమైక్య' పట్టణ అధ్యక్షులుగా కటుకం గణేష్ నియామకం

**కోరుట్ల జనవరి 17 ప్రజాజ్యోతి**

చేనేత పద్మ సమైక్య' కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన కటుకం గణేష్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండా రాం మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి రాంపల్లి బాలరాజు శుక్రవారం కటుకం గణేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కటుకం ఉదయ్ కుమార్ నేత, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి గజ్జెల్లి గణేష్, కోరుట్ల మండల అధ్యక్షులు గుండేటి సంతోష్ పాల్గొన్నారు.



## కోదండ రామాలయంలో మహిళల చే కుంకుమ పూజలు



**జగిత్యాల,జనవరి 17, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు లో గల శ్రీ కోదండ రామస్వామి ఆలయంలోప్రతి శుక్రవారం మహిళ లచె అమ్మవారికి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామనుజ శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు హారతి తీర్థప్రసాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు ,భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## అర్హు లందరికీ రేషన్ కార్డులు



**కోరుట్ల జనవరి 17ప్రజాజ్యోతి ప్రతినిధి**

అర్హులందరికీరేషన్కార్డులు అందించడానికికృషిచేస్తానని 2వార్డుకౌన్సిలర్ రేష్మా ఫర్జీన్, రఫీ కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అన్నారు.శుక్రవారం రోజున పట్టణంలో ని 02 వార్డు కౌన్సిలర్ రేష్మా ఫర్జీన్ కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు మహ్మద్ రఫీ మున్సిపల్ ,ఎమ్మార్వోఆఫీస్సిబ్బందితోస్వయంగాఇంటింటికి వెళ్లి రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డులు అందరికీ వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాము వార్డులో 62 లబ్ధిదారులు అర్హులుగా ఉన్నారు వారి అందరి వివరాలు సేకరించడం జరుగుతుందినీ పేరు రానివారు బాధపడాల్సిన అవసరం లేదని 02 వార్డులో నీ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వచ్చే విధంగా చూస్తామని 2వార్డుకౌన్సలర్ రేష్మా ఫర్జీన్ రఫీ, అన్నారు.

## సమరసత క్యాలెండర్ ఆవిష్కరణ



**జగిత్యాల బ్యూరో జనవరి 17ప్రజా జ్యోతి:**

సామాజిక సమరసత వేదిక జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గీత గ్రంథాలయంలో శుక్రవారం సమరసత క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ రాణి అహల్యాబాయ్ హోల్కర్ త్రి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సామాజిక సమసరసత వేదిక ఆధ్వర్యంలో సమరసత మూర్తుల చిత్రాలతో కూడిన క్యాలెండర్ ను రూపొందించడం జరిగిందన్నారు. సమాజంలోని అన్ని కులాలు, వర్గాల మధ్య సామరస్యాన్ని సాధించడంలో విశేష కృషిచేసిన వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, సావిత్రి బాయి పూలే, సంత్ రవిదాస్ లాంటి సంఘసంస్కర్తల జీవిత చరిత్రను నేటి తరం కు అందించి తద్వారా సమాజంలో సమరసత భావాన్ని పెంపొందించడంకోసం సమరసత వేదిక ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఆకుతోట వెంకటరమణారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న, అధ్యక్షులు చిట్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి భూమారెడ్డి, కన్వీనర్ సంపూర్ణ చారి, సూర్యనారాయణ, పురుషోత్తం మహిపాల్ రెడ్డి, తోగిటి గంగాధర్, శ్రీనివాస్, బెక్కం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్టీసి డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు






**--రోడ్డు ప్రమాదాల నివారణపై ఆర్టీసి డ్రైవర్లకు, సిబ్బందికి అవగాహన.**

**జగిత్యాల్ టౌన్,జనవరి 17, (ప్రజా జ్యోతి ).**

ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్. పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రామారావు, జగిత్యాల డిపో మేనేజర్ జి సునీత. జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ,ప్రతి ఆర్టీసి డ్రైవర్ చాలా ఏకగ్రతతో డ్రైవ్ చేయాలనీ కోరారు అలాగే సెల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి బస్సులను నడపద్దు,అలాగే బస్సు లో ఉన్న ప్రయాణికుల గురించి,రోడ్డు పై ఉన్న పాదాచారులను దృష్టిలో ఉంచుకొని వారి గురించి ఆలోచిస్తూ డ్రైవ్ చేయాలనీ కోరారు. చిన్నపిల్లలకి బైక్లు ఇస్తే వాళ్లు చేసే ప్రమాదాల వల్ల వాళ్ళ తల్లిదండ్రులకు శిక్షలు, మరియు డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలకువలు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు

## అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేసిన నామ్ శంకర్



**జగిత్యాల జనవరి 17ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణం చెందిన విధాత ఆసుపత్రి నిర్వహకులు నామ్ శంకర్ అత్యవసర సమయంలో జన్నారం గ్రామానికి చెందిన సురనేని రాజవ్వ కాలు విరిగి ఆసుపత్రిలో చేరగా చికిత్స నిమిత్తం రాజవ్వ కు రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే మానవత దృక్పధం తో స్పందించి నా మ్ శంకర్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోకి వెళ్లి రక్తదానం చేయడం జరిగింది. ఇలా రక్తదానం చేయడాన్ని చూసి విధాత హసిపిటల్ మేనేజ్ మెంట్ శనిగారపు మహేష్ అభినందించారు ఇలా చేయడం మూలంగా పలువురు అతడిని అభినందించారు.

## ఎమ్మెల్సీ కవితకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు



**జగిత్యాల బ్యూరో జనవరి 17ప్రజా జ్యోతి:**

భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి , నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ ఆర్ ఐ జాగృతి నాయకులు మహమ్మద్ సైఫొద్దీన్, జగిత్యాల మాజీ ఏ.యం.సి వైస్ చైర్మన్ ఆసిఫ్, జగిత్యాల మండల భారాస మైనార్టీ అధ్యక్షులు జహంగీర్, భారాస యూత్ నాయకులు సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మించవద్దని కాలనీవాసులు ఆందోళన

### సెల్ టవర్ నిర్మాణం రద్దు చేయాలి

**జగిత్యాల బ్యూరో జనవరి 17ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపూర చౌరస్తా వద్ద ఓ ఇంటిపై నిర్మాణం జరుగుతున్న సెల్ టవర్ చుట్టూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ఆరోగ్యాన్ని, భద్రతను పక్కన పెట్టి నిర్మాణ పనులు జరుగుతుండటంపై స్థానికులు ఆగ్రహంతో మిన్నంటుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమవడంతో ప్రజలు స్వయంగా రంగంలోకి దిగి ఆందోళన చేపట్టారు. ఆందోళన నేపథ్యం ఇస్లాంపూర చౌరస్తాలో ఏటు జెడ్ పాత దర్వాజాల దుకాణం సమీపంలోను ఇంటిపై సెల్ టవర్ నిర్మాణం జరుగుతోంది. టవర్ యజమాని గతంలో ప్రజల అనుమతి లేకుండా పనులు ప్రారంభించడంతో, స్థానికులు ఈ వ్యవహారంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారు ప్రజావాణిలో కలెక్టర్ కార్యాలయానికి, మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఈ వ్యవహారం పెను సమస్యగా మారింది.ఇస్లంపుర ప్రజల ఆరోగ్యంపై ప్రభావం సెల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీ మహిళలు, వృద్ధులు ఈ ప్రభావానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది తెలుసుకున్న ఇస్లాంపూర ప్రజలు, ఈ నిర్మాణం తమ ప్రాణాలకు ప్రమాదకరమని భావిస్తూ, దీనిని ఆపాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ప్రజావాణిలో ఫిర్యాదులు, ఫలితం లేదు స్థానికులు గతంలో ప్రజావాణిలో తమ సమస్యను ప్రస్తావించి, కలెక్టర్ ను ఆశ్రయించారు. అయితే, టవర్ యజమాని దొంగచాటుగా పనులు కొనసాగించడంతో, స్థానికుల ఆందోళన మరింత పెరిగింది. "ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, మాకు సమాధానం చెప్పే వారు లేరు. ఈ నిర్లక్ష్యమే మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చింది," అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆందోళన తారస్థాయికి గురువారం ఉదయం టవర్ నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభమైనట్లు గుర్తించిన స్థానికులు, తక్షణమే అక్కడికి చేరుకుని ఆ పనులను అడ్డుకున్నారు. "ఈ టవర్ నిర్మాణం కొనసాగితే, ఇది మాకు పెద్ద ముప్పు. మేము అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. అందుకే స్వయంగా వచ్చి ఈ పనులను





ఆపాల్సి వచ్చింది," అని స్థానిక ఇస్లాంపుర ప్రజలు అన్నారు. జగిత్యాల పట్టణbమునిసిపాలిటీ తక్షణ స్పందనప్రజల ఆందోళనతో వెంటనే స్పందించిన మునిసిపల్ అధికారులు, సెల్ టవర్ నిర్మాణ పనులను గురువారం ఆందోళన చేపట్టడం వల్ల నిలిపివేశారు. "ఇలాంటి నిర్మాణాలు ప్రజల అనుమతి లేకుండా జరగరాదు. టవర్ నిర్మాణంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకుంటాం," అని మున్సిపల్ సిబ్బంది అధికారులు హామీ ఇచ్చారు.

**సెల్ టవర్ యజమాని పై విమర్శలు**

సెల్ టవర్ యజమాని పై స్థానికులు తీవ్ర విమర్శలు చేశారు. "ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా, అనుమతులు పొందినట్లు నటించి, దొంగచాటుగా పనులు చేయడం చట్టవిరుద్ధం. ఈ వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాలి," అని వారు ఇస్లాంపుర వాసులు డిమాండ్ చేశారు. నిర్మాణం రద్దు: టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలి.ఆరోగ్య భద్రత: రేడియేషన్ ప్రభావం తొలగించడానికి కఠిన చర్యలు తీసుకోవాలి.అనుమతుల పరిశీలన: భవిష్యత్తులో ఇలాంటి నిర్మాణాలకు ప్రజల అనుమతి తప్పనిసరి చేయాలి. చట్టపరమైన చర్యలు: టవర్ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇస్లాంపూర ప్రజల పోరాటం కేవలం ఒక టవర్ నిర్మాణం పై మాత్రమే కాదు, అది వారి ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన పోరాటం. ప్రజల హక్కులను రక్షించడంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని ప్రజలు కోరుతున్నారు.